
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

ఆదివారం | 15 | మార్చి | 2026 ◆ పేజీలు : 10


## ములుగు జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు..

- ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దు..
- హాస్టల్స్,హాస్పిటల్స్ లో ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం..
- సిలిండర్లను బ్లాక్ లో విక్రయిస్తే కఠిన చర్యలు..
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



2 లో...



# గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నిర్లక్ష్యం..

### ఇద్దరిపై సస్పెన్షన్ చర్యలు..

### జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో వెలుగులోకి లోపాలు..

**పర్వతగిరి, మార్చి 14 (ప్రజాజ్యోతి)** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద శనివారం పర్వతగిరి మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, రికార్డు గది, భోజనశాల, వంటగది, స్టోర్ రూమ్‌లు మరియు పరిసరాలను పరిశీలించారు. తనిఖీలో తరగతి గదులు, వంటగది అపరిశుభ్రంగా ఉండటం గమనించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఆహార పదార్థాల నిల్వ, వంటగది పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమంపై నిర్లక్ష్యం ప్రదర్శించినందుకు డిప్యూటీ వార్డెన్ సంధ్యారాణి, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శారదలను సస్పెండ్ చేయడానికి

మిగతా 2 లో...



# నిప్పుల కొలిమిలా భానుడి ప్రతాపం

- అప్రమత్తంగా ఉండాలన్న అధికారులు.. ఆందోళనలో రైతన్నలు.

**చెన్నారావుపేట మార్చి 14 (ప్రజాజ్యోతి):** చెన్నారావుపేట మండల కేంద్రంతో పాటు శివారు గ్రామాల్లో ఎండల తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. మార్చి రెండో వారంలోనే ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరుతుండటంతో ప్రజలు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. మార్చి 14, 2026 మండలంలో గరిష్ఠ ఉష్ణోగ్రత 38°Cగా నమోదైంది. ఉదయం 10 గంటల నుంచే ఎండ ప్రభావం మొదలవుతుండటంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా మండల పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు అత్యవసరమైతే తప్ప వృద్ధులు, చిన్నారులు

మిగతా 2 లో...

## పర్వతగిరి పీహెచ్ సీ లో అవగాహన ఎక్కడ..?

- ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యమా..?
- మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరగాల్సిన కార్యక్రమాలు కనిపించకపోవడంతో విమర్శలు

**పర్వతగిరి, మార్చి 14 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రజలకు కల్పించాల్సిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు అంతగా కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆరోగ్య విధానాల ప్రకారం గ్రామాల్లో

మిగతా 2 లో...




## పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం

- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మార్చి 14, (ప్రజాజ్యోతి):** పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రారంభమైన నేపథ్యంలో హనుమకొండలోని పలు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హనుమకొండ లష్కర్ బజార్‌లోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్ మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు

మిగతా 2 లో...

## పర్వతగిరి పీ హెచ్ సీ లో అవగాహన ఎక్కడ..?

(మొదటి పేజీ తరువాయి...)

తల్లి–శిశు సంరక్షణ, కుటుంబ నియంత్రణ, పోషకాహారం, పరిశుభ్రత, అంటువ్యాధుల నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ఆరోగ్య శాఖ ప్రధాన బాధ్యతగా ఉంది. అయితే పర్వతగిరి మండలంలోని పలు గ్రామాల్లో ఈ కార్యక్రమాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది కలిసి గ్రామాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అవి కనిపించడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించడం అత్యవసరం. అయినప్పటికీ గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు, అవగాహన సమావేశాలు నిర్వహించడం అరుదుగా కనిపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరిగే కార్యక్రమాలను మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షిస్తూ సిబ్బంది పనితీరును సమీక్షించాల్సి ఉండగా, ఆ వ్యవస్థ కూడా ప్రశ్నార్థకంగా మారిందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పర్వతగిరి మండలంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నిప్పుల కొలిమిలా భానుడి ప్రతాపం



(మొదటి పేజీ తరువాయి...)

బయటకు రావద్దని హెచ్చరించారు. వడదెబ్బ తగలకుండా తగినంత నీరు, మజ్జిగ తీసుకోవాలని, వదులైన కాటన్ దుస్తులు ధరించాలని వైద్యులు కోరుతున్నారు. ఉపాధి హామీ కూలీలు కూడా ఉదయం వేళల్లోనే పనులు ముగించుకోవాలని సూచించారు.మరోవైపు అకస్మాత్తుగా పెరిగిన ఎండలు సాగుపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణంలో తేమ శాతం పెరిగి ఉక్కపోత ఎక్కువగా ఉండటంతో ఆఖరి దశలో ఉన్న పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. పెరిగిన ఉష్ణోగ్రతల వల్ల భూగర్భ జలాలు తగ్గిపోయి, బోర్లలో నీటి మట్టం పడిపోవడంపై అన్నదాతలు దిగులు చెందుతున్నారు. పశువులకు మేత, తాగునీటి కొరత ఏర్పడకుండా తగిన ఏర్పాట్లు చేయాలని వారు కోరుతున్నారు. నేడు ఎండలు మండినప్పటికీ, రేపటినుండి మార్చి 15 ,16 తెలంగాణలోని పలు జిల్లాలలో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఐఎండి అంచనా వేస్తుంది. దీనివల్ల ప్రజలకు ఎండల నుండి స్వల్ప ఉపశమనం లభించవచ్చు.

## పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం



(మొదటి పేజీ తరువాయి...)

హాజరయ్యారనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు కల్పించిన తాగునీటి సౌకర్యం,పరిశుభ్రమైన పరిసరాలు,టాయిలెట్ వసతులు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ దృష్ట్యా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల్లో వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ఈ తనిఖీల సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నిర్లక్ష్యం..





(మొదటి పేజీ తరువాయి...)

ప్రతిపాదనలు పంపాలని సంబంధిత డీసీఓను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళిక అమలులో నిర్లక్ష్యం వహించడం, విద్యార్థుల విద్యా కార్యక్రమాలపై సరైన పర్యవేక్షణ లేకపోవడంపై పీఓ అపర్ణ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రేవతిలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అలాగే విద్యార్థులకు అందించే ఔషధాల నిర్వహణలో బాధ్యత వహిస్తున్న నర్సింగ్ సిబ్బందిపై కూడా విధుల్లో అలసత్వం ప్రదర్శించినందుకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ పదవ తరగతి పరీక్షలను బాగా రాయాలని ప్రోత్సహించారు. పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు విహారయాత్రకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. తదుపరి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెను పరిశీలించి విద్యార్థులు చేసిన ఫిర్యాదులను అధ్యయనం చేసి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, విద్యా పురోగతికి సంబంధించిన అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు..



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పీజి గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. శనివారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తనఛాంబర్లో జిల్లాలో గ్యాస్ సరఫరాపై పోలీస్ సివిల్ సప్లై,రవాణా, విద్యా ఆరోగ్య శాఖ తోపాటు ఇతర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో పరిస్థితులను అధికారులతో అడిగి తెలుసుకొని దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..గ్యాస్ సిలిండర్లకు సంబంధించి జిల్లాలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళు గురుకులాలు పాఠశాలల్లో గ్యాస్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా తగినజాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి హాస్టల్ పాఠశాల గురుకులాలను సందర్శించి పరిస్థితిని తెలుసుకోవాలని అన్నారు.అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్లో అవసరమయ్యే గ్యాస్ కు సంబంధించి వైద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలన్నారు. ఆస్పత్రుల్లో గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.వైద్యశాఖ అధికారులు ప్రత్యేకంగా మానిటరింగ్ చేయాలని ఆదేశించారు.జిల్లాలో ఎవరైనా గ్యాస్ సిలిండర్లను కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు.పోలీసులు రవాణాశాఖ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.బ్లాక్ లో విక్రయించకుండా పోలీస్ అధికారులు నిరంతరం నిఘా పెట్టాలని పేర్కొన్నారు. రాష్ట్ర పౌరసరఫరాలు సాగునీటి శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు జిల్లాలో గ్యాస్ సరఫరా పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్ డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్ గా 12మంది అధికారులతో కలిసి డిస్టిక్ ఎనర్జీసప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.సూపరిండెంట్ ఆఫ్ పోలీస్,అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, డీఈఓ, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్,బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్,ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్టీ డెవలప్మెంట్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఆఫీసర్ డిస్టిక్, డిఎం అండ్ హెచ్ఓ, సేల్స్ మేనేజర్ హెచ్ పిసిఎల్ బిపిసిఎల్ ఎల్పీజి డీలర్స్ సభ్యులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.ఎప్పటికప్పుడు మానిటరింగ్ కమిటీ గ్యాస్ సరఫరా ఇబ్బందులపై పర్యవేక్షణ జరుపుతుందని అన్నారు.జిల్లా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు ఎక్కడా ఎలాంటిఇబ్బందులు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు పకడ్బందీగా వ్యవహరించాలన్నారు.డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను కమర్షియల్ గా వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పౌరసరఫరాల అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.13వ తేదీన జిల్లాలో కమర్షియల్ గా వాడుతున్న 11 డొమెస్టిక్ సిలిండర్లను అధికారులు సీజ్ చేశారని తెలిపారు. అదేవిధంగా 8 కేసులు నమోదు చేశారని చెప్పారు.గ్యాస్ సరఫరా పై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. యధావిధిగా విధిగా ఎప్పటి లాగానే గ్యాస్ సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు.గ్యాస్ సరఫరాలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109లో సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జీ, డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ షా ఫైజల్ హుస్సేనీ,జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు, వ్యవసాయ అధికారి సురేష్ కుమార్,డిస్ట్రిబ్యూటర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 14 (ప్రజాజ్యోతి):** శనివారం నుంచి ప్రారంభం అయిన పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబందించి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి చీఫ్ సూపరింటెండెంట్ లకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పలు సూచనలను తెలిపారు. అనంతరం సెయింట్ మేరీస్ స్కూల్, ధర్మకంచలోని జెడ్పిహెచ్ఎస్ స్కూల్ లో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధింపు, బయటి వ్యక్తుల ప్రవేశంపై నిషేధం, సిసి టివి కెమెరాల ద్వారా పర్యవేక్షణ వంటి కఠిన చర్యలను పాటించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు తాగునీరు, ఫ్యాన్లు, డెస్కులు, సరైన వెలుతురు ఉండేలా చూడాలని వేసవి తీవ్రత కారణంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు.



# గోఉత్పత్తుల తయారీపై శిక్షణ శిబిరం

- పంచగవ్య ఉత్పత్తులపై అవగాహన
- మహిళల స్వయం ఉపాధికి దోహదం
- కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 13,( ప్రజా జ్యోతి ):** హనుమకొండలోని చింతగట్టు ప్రాంతంలోని మహర్షి గోశాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంచగవ్య ఉత్పత్తుల తయారీపై శిక్షణ శిబిరం శనివారం నిర్వహించారు. ఎస్.ఆర్.ఎం. ఫౌండేషన్ సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాలలు కేవలం గోవులను సంరక్షించడానికే కాకుండా వాటి ద్వారా లభించే పాలు, పెరుగు, నెయ్యి, మూత్రం, పేడతో పర్యావరణహిత ఉత్పత్తులు తయారు చేయడం అభినందనీయమని అన్నారు. గణేష్ ప్రతిమలు, ప్రమిదలు, వాషింగ్ పౌడర్, రాఖీలు, ఫ్లోర్ క్లీనర్, దంతమంజన్, ధూపాలు తదితర గోవుత్పత్తుల తయారీ ద్వారా రసాయన పదార్థాల వినియోగాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ శిక్షణ శిబిరంలో కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన సురభి గోశాల ప్రతినిధి కే. దిలీప్ కుమార్ పాల్గొని శిక్షణ ఇచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా పంచగవ్య ఉత్పత్తుల తయారీలో ఆసక్తి ఉన్న 200 మందికి పైగా ప్రతినిధులు, ముఖ్యంగా మహిళలు పాల్గొన్నారు. ఈ శిక్షణ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కలుగుతాయని పాల్గొన్న వారు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ బి. రాజా రెడ్డి, హసన్‌పర్తి తహసీల్దార్ పి. కిరణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర గోశాల సేవా సమితి రాష్ట్ర సభ్యులు ఆకుతోట రామారావు, మహర్షి గోశాల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు టి. యుగేందర్, కర్నె యాదగిరి, కె. స్వామి నారాయణ, ప్రొఫెసర్ కే. కేశవరావు, డి. కిషన్ రావు, జి. జయ, సలువాల శైలజ, చంచల్ అగర్వాల్, వి. మలహర్ రావు, నాగ నారాయణతో పాటు వాలంటీర్లు పాల్గొన్నారు.

## పాడి రైతులు పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

- డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్



**హసన్‌పర్తి,మార్చి-14(ప్రజాజ్యోతి):** పాడి రైతులు తమ పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించి పశుసంపదను కాపాడుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ సూచించారు. హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండల కేంద్రంలో పశువైద్యాధికారి మాళవిక ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శివకుమార్ మాట్లాడుతూ రైతు సోదరులందరూ తమ పశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత టీకాల కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. పశువుల పెంపకందారులు గాలి కుంటు వ్యాధి నివారణపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మారం తిరుపతి, నాయకులు తాళ్ల శ్యామ్, మట్టెడ సుమన్, పశువైద్య శాఖ సిబ్బంది సాధిక్, రాధా పాల్గొన్నారు.

## చింతలపల్లె గ్రామంలో తొలి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



**ఎల్కతుర్తి మార్చ్ 14 (ప్రజా జ్యోతి )** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లె గ్రామంలో తొలి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుఖినే సంతాజి హాజరై గృహప్రవేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు బుసరి రామారావు రమ దంపతులు తమ సొంత ఇంటిలోకి అడుగు పెట్టడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుకినే సంతాజి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. పేదల సొంతింటి కలను నిజం చేయడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది పేద కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని ప్రతి పేదవాడి ఇంటి కల నెరవేరేలా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు లభించడం తమ కుటుంబానికి ఎంతో ఆనందకరమైన విషయమని లబ్ధిదారులు బుసరి రామారావు, రమ తెలిపారు. మా సొంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది అని వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి, లోలేట చిరంజీవి, అంబీర్ గోపాల్, కుడితాడి మహేందర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామంలో తొలి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం జరగడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.

## నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**పరకాల, మార్చి 14, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణంలోని 17వ డివిజన్ కు చెందిన పంచగిరి సంపత్ ( స్టాంప్ వెండర్ రిజిస్ట్రేషన్ ) తండ్రి పంచగిరి సాంబశివుడు మరణించగా వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి , మాజీ కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ చందుపట్ల నరసింహ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శనిగరం రజినీ నవీన్, అడ్వకేట్ దుప్పటి సుజయ్ రణదేవ్, 17 వార్డు నాయకులు తోట రవీందర్, యం.డి అల్తాఫ్, చెట్టి ఏసు, బండారి కోమల, షాహిన్, జరీనా, సారంగపాణి తదితరులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## బండి సారమ్మకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి



**హసన్‌పర్తి,మార్చి-14(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజినీకుమార్ తల్లి బండి సారమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైరాన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బండి సారమ్మ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ 55వ విభాగ అధ్యక్షుడు అటికం రవీందర్, జిల్లా నాయకులు సంగాల విక్టరీబాబు, చింతల లక్ష్మణ్, 3వ విభాగ అధ్యక్షుడు రాజు, జక్కు రమేష్, యువజన అధ్యక్షుడు గుంజె సాయికుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన



**శాయంపేట మార్చి 14 ప్రజా జ్యోతి :** మండలంలో పదో తరగతి పరీక్షలు శనివారం నుండి ప్రారంభమయ్యాయి అధికారులు సమయపాలన సంబంధించిన వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు దిశ నిర్దేశం చేయడం జరిగింది. అధికారులు చెప్పిన నియమాలను ఉల్లంఘించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులను సరైన సమయానికి తీసుక రాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందారు. మాందారి పేట జాతీయ రహదారి పక్కన గల కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు ఎం జె పి, గర్ల్స్ పాఠశాలలో సెంటర్లను కేటాయించారు. సెంటర్ల వద్ద వేచి ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లలు సమయానికి రాకపోవడంతో ఆందోళన చెందారు. 9 : 27 నిమిషాలకు విద్యార్థులు రావడంతో వారితో పాటు వచ్చిన ఉపాధ్యాయులను తల్లిదండ్రులు నిలదీయడంతో పొంతన లేని సమాధానం చెప్పుకొచ్చారు. ఇంకా కాస్త లేట్ అయితే పిల్లల భవిష్యత్తు ఏమవుతుందో అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి సమయపాలన పాటించే విధంగా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాద బాధితునికి మిత్రబృందం ఆర్థిక సహాయం

**హసన్ పర్తి, మార్చి 14 (ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామానికి చెందిన మేకల పుల్లయ్య ఇటీవల పనులకు వెళ్లే క్రమంలో ప్రమాదవశాత్తు రోడ్డుపై ప్రమాద వశాత్తు కిందపడటంతో కుడికాలు మోకాలి పైభాగంలో విరిగింది. అనంతరం ఆయన హన్మకొండలోని ఒక ప్రయివేట్ ఆసుపత్రి లో వైద్యం పొందారు.ఈ నేపథ్యంలో వైద్య ఖర్చులకు సహాయంగా పదవ తరగతి 1989–90 విద్యాసంవత్సరం మిత్రబృందం సభ్యులు, పెంబర్తి గ్రామ ప్రజలు, దాతల సహకారంతో సేకరించిన రూ.35,000ను పెంబర్తి గ్రామ సర్పంచ్ తాళ్లపెల్లి కుమారస్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి హేమలత చేతుల మీదుగా శనివారం పుల్లయ్య స్వగృహంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎలుకరాజు సదానందం, దండుగుడం రాజుకుమార్, ఆరెల్లి వెంకటస్వామి, పరమేశ్వర చారి, మట్టేడ యుగంధర్, కంద



గట్ల శ్రీనివాస్, మేకల రవీందర్, బాలు, చాతల్ల సదానందం పాల్గొన్నారు.ఈ సందర్భంగా తనకు ఆర్థిక సహాయం చేసిన మిత్రబృందం సభ్యులు, దాతలకు పుల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నారి ప్రజ్వను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు

- రంజిత్ రెడ్డి, చైర్మన్ హరీష్,సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్



**నెక్కొండ మార్చి 14 (ప్రజా జ్యోతి )**మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భానుప్రకాష్ కుమార్తె చి ప్రజ్వ సారి ఫంక్షన్ శనివారం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సొంటిరెడ్డి యమున రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, చల్లా శ్రీపాల్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివ పాల్గొన్నారు. అలాగే మాజీ పీఏసీఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరాబోయిన రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు రావుల మధుకర్ రెడ్డి, మౌటం మౌనిక–కృష్ణరాజు, చల్లా విష్ణు రెడ్డి, చల్లా రఘోత్తం రెడ్డి హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటుపల్లి ప్రభాకర్ రావు, మెట్టు నర్సింహారెడ్డి, కొమ్మారెడ్డి లక్ష్మారెడ్డి, మిన్నకంటి నవీన్ రావు, గంధం సుధాకర్, ఇదునూరి ప్రభాకర్ వనం యాకాంతం, దంతాల అశోక్, ఎస్కే యాకూబ్ పాషా, గట్ల వరుణ్ పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పర్వతగిరి మండలంలో ప్రశాంతంగా 10వ తరగతి తెలుగు పరీక్షలు



**పర్వతగిరి, మార్చి 14 (ప్రజాజ్యోతి )**పర్వతగిరి మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన పదో తరగతి తెలుగు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండల పరిధిలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మండలంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో మొత్తం 240 మంది విద్యార్థులు నమోదు కాగా అందరూ హాజరయ్యారు. అలాగే మండల కేంద్రంలోని జడ్పి హైస్కూల్ పరీక్షా కేంద్రంలో 289 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, అందులో ఒకరు సిడబ్ల్యూఎస్ఎన్ (ప్రత్యేక అవసరాలున్న విద్యార్థి ) కింద పరీక్ష రాసినట్లు మండల విద్యాశాఖాధికారి ఎంఈఓ బిక్షపతి తెలిపారు. ఇక సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన ఇంటర్ ఒకేషనల్ పరీక్షలో 62 మంది విద్యార్థులకు గాను 61 మంది హాజరయ్యారు, ఒకరు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా సాగాయని, పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

- చిన్న గుడిబోయిన కుమార్



**రాయపర్తి మార్చి 14 ప్రజా జ్యోతి**కులమతాలకు అతీతంగా రాయపర్తి మండ ల కేంద్రంలోని ఆలంగీర్ మస్జిద్ లో శనివారం ఇఫ్తార్ దావత్ను చిన్న గుడిబోయిన కుమార్ అందించారు.ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా రాయపర్తి ఎస్ ఐ ముత్యం రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ ఇఫ్తార్ విందు హిందూ ,ముస్లింల ,మధ్య ప్రేమ భావాన్ని స్నేహభావాన్ని పెంచుతుందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సె రాజేందరు సదర్ సాహెబ్ అమ్జత్ , నూనె అనిల్, పెండ్యాల గణేష్, వరుణ్, పరకాల నాగరాజు, మహమూద్, ఆఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

# కేయూ మాజీ వైస్ చాన్స్ లర్ లింగమూర్తి మృతి

**హసన్‌పర్తి,మార్చి–14(ప్రజాజ్యోతి):** కాకతీయ విశ్వవిద్యాలయ మాజీ వైస్ చాన్స్ లర్ ఆచార్య ఎన్ .లింగమూర్తి ఈరోజు మధ్యాహ్నం 12.20 గంటలకు మృతి చెందారు. ఆయనకు భార్య అంజలి, ఇద్దరు కుమారులు ఉన్నారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. రెండు నెలలుగా హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచారు.ఆచార్య ఎన్ .లింగమూర్తి 1981లో సిక్కిం కళాశాల నుంచే కేయూలో ఆర్థికశాస్త్ర విభాగంలో అధ్యాపకుడిగా చేరారు. పలుహోదాల్లో విధులు నిర్వహించి





సేవలందించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో 2007లో ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2013లో పదవీ విరమణ చేశారు. సుదీర్ఘకాలం పాటు ఆయన ఆర్థికశాస్త్రంపై కీలక పరిశోధనలు చేపట్టి అనేక గ్రంథాలను రచించారు.ఇంజినీరింగ్ కళాశాలల ఏర్పాటుకేయూ మాజీ ఉపకులపతి ఆచార్య లింగమూర్తి పేద విద్యార్థులకు ఉన్నత సాంకేతిక విద్య అందించాలనే లక్ష్యంతో కేయూలో ఇంజినీరింగ్ కళాశాలల ఏర్పాటుకు కృషి చేశారు. ఈ క్రమంలో 2009లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఇంజినీరింగ్ కళాశాలల్లో పాఠ్యాలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ఆ కళాశాలల్లో 40 శాఖలు ఉండగా సుమారు 360 మంది విద్యార్థులు ఇంజినీరింగ్ విద్యను అభ్యసిస్తున్నారు.హసన్ పర్తి మండలం భీమారం లోని లింగమూర్తి మృతదేహానికి ఎమ్మెల్యే నాగరాజు, తదితర రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, ఉద్యోగులు, స్థానికులు హాజరై నివాళులు అర్పిస్తున్నారు.

## కొత్తూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

- 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు
- ఉచిత మందుల పంపిణీ
- మండల పంచాయతీ అధికారి సూచన ప్రకాష్



**రాయపర్తి మార్చి 14 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరులో సర్పంచ్ స్వప్న సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందుల పంపిణీ చేయడం అభినందనీయం.రాయపర్తి మండలంలోని కొత్తూరు గ్రామంలో, 14.03.2026ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో భాగంగా, కొత్తూరు గ్రామంలో స్వప్న సంతోష్ కందికట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. వర్ధన్నపేటలోని రవీందర్ రెడ్డి మెమోరియల్ వెంకటేశ్వర హాస్పిటల్ వారి సౌజన్యంతో, డాక్టర్ ప్రజీత్ పర్యవేక్షణలో వైద్య బృందం రోగులకు పరీక్షలు నిర్వహించారు **కార్యక్రమ ముఖ్యాంశాలు:వైద్య పరీక్షలు:** సుమారు 200 మంది గ్రామస్థులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.**ఉచిత మందులు:** పరీక్షలు చేయించుకున్న వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిప్ప శ్రీను, పంచాయతీ కార్యదర్శి MD అస్మా, ఆశా కార్యకర్త గాదె రజిత , రవీందర్ రెడ్డి మెమోరియల్ వెంకటేశ్వర హాస్పిటల్ సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వప్న సంతో ష్ కందికట్ల గారు మాట్లాడుతూ.. ప్రజా పాలనలో భాగంగా ప్రజల వద్దకే వైద్య సేవలను తీసుకురావడం సంతోషంగా ఉందని, ఈ శిబిరాన్ని వినియోగించుకు న్న గ్రామస్థులకు మరియు సహకరించిన వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## హేమాచల క్షేత్రంలో భక్తుల రద్దీ



**మంగపేట, మార్చి 14 (ప్రజా జ్యోతి )**రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి ఆలయానికి శనివారం భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి హేమాచల లక్ష్మీ నృసింహస్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం స్వామి వారి ఆలయ సమీపంలోని చింతామణి జలధార, ఎద్దుముక్కు ప్రాంతాలను సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల గోత్ర నామాలతో ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి, ఆలయ చరిత్రను, శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి మహిమల గురించి భక్తులకు వివరించారు. ఆలయ అర్చకులు, భక్తులు, అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబనికి అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్

- చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 14 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం అరెగూడెం గ్రామంలో శనివారం ఇటీవల ఆరోగ్యంతో మరణించిన గుండ్లపెల్లి సరోజన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబనికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను పంపిణి చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, స్థానిక సర్పంచ్ బల్లకారి యాకయ్య, మాజీ సర్పంచ్,పెండ్లి సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ కంటరి బిక్షపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు కదుదుల నర్సింహా, వార్డ్ నెంబర్ లు యర కుమారస్వామి, వాడికిలా లక్ష్మయ పార్టీ ముఖ్య నాయకులు ఎంగిలి అనిల్, ముస్కు మోహన్ రెడ్డి, తుమ్మలపల్లి రాజు, వాడికేలా మహేందర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**వెంకటాపురం,మార్చి 14 (ప్రజాజ్యోతి) :**జనసేన పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ఎంపి డాక్టర్ జయసింహ ఇంటి ఆవరణలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.అనంతరం పార్టీ నాయకులు,కార్యకర్తలు మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేద ప్రజల పక్షాన జనసేన పార్టీ పూర్తి స్థాయిలో వారి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తుందని తెలిపారు.జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు.జనసేన పార్టీలో రూ.400 రూపాయలు సభ్యత్వం తీసుకోవడం ద్వారా సహజ మరణాలకు రూ.లక్ష రూపాయలతో పాటు అనుకోకుండా జరిగే ప్రమాదాలకు రూ.5 లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా జనసేన పార్టీ ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు.పేద ప్రజల పక్షాన పోరాడే పార్టీ జనసేన మాత్రమేనని ఆయన తెలిపారు.ప్రతి జనసేన కార్యకర్తకు పార్టీ అండతోపాటు అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయిమెస్ రంజిత్,గిన్నెల వెంకట్రావు,తన్నీరు శ్రీనివాసరావు,ఎడ్ల సంపత్ కుమార్,జి.రాజేష్,బేతంచెర్ల బ్రదర్స్,ముత్యం,తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ లో సర్పంచులకు అవగాహన సదస్సు

## హాజరైన మండల స్పెషల్ ఆఫీసర్ సాల్మన్ రాజు, డిఆర్డీఓ శ్రీనివాస్ రావు




**వెంకటాపూర్ మార్చి 14 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ సాల్మన్ రాజు ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలుకై మండల స్థాయిలో సర్పంచులకు అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ సాల్మన్ రాజు,డిఆర్డీఓ శ్రీనివాసరావు హాజరు కాగా తహశీల్దార్ గిరి బాబు,ఎంపిడిఓ మూడ్ రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలు కొరకు ప్రణాళిక ప్రతులను అందజేశారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ సాల్మన్ రాజు,డిఆర్డీఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో సంబంధిత 24 శాఖల అధికారులతో ప్రణాళికలు రూపొందించిన వాటిని విజయవంతం కోసం సర్పంచులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అనంతరం తహశీల్దార్ గిరి బాబు,ఎంపిడిఓ మూడ్ రాజులు మాట్లాడతూ..అన్ని శాఖల అధికారులతో ప్రణాళికలు రూపొందించబడిన ప్రకారం 99 రోజులలో విజయవంతం చేయాలని అన్నారు.జిల్లాలోనే వెంకటాపూర్ మండలంను ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలన్నారు.ఈ కార్యక్రమం చివరలో అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు ఉంటాయన్నారు. గ్రామసభలలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల సర్పంచులు, తహశీల్దార్ గిరి బాబు, ఎంపిడిఓ మూడ్ రాజు,ఎస్సై చల్ల రాజు,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ డోలి శంకర్,ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, ఉపాధిహామీ పథకం ఏపీఓ రాజు,ఏపిఎం ధర్మేందర్, ఎంపిఓ శ్రీనివాస్,ఏఓ శైలజ, విద్యుత్ శాఖ,వివిధ గ్రామాల సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మొదలైన 10 వ తరగతి పరీక్షలు

- బుధరావుపేట మోడల్ హైస్కూల్లో మొత్తం 221 విద్యార్థులు హాజరు



**ఖానాపురం /మార్చి 14(ప్రజాజ్యోతి)** ఖానాపురం మండలంలో 10 వ తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. బుధరావుపేట మోడల్ హై స్కూల్ పరీక్ష కేంద్రంలో 221 మంది పదో తరగతి విద్యార్థులకు అందరూ హాజరయ్యారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచినీరు. మెడికల్ మొదలగు సౌకర్యాలు సంతృప్తికరంగా ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ చరణ్ సింగ్ తెలిపారు. కాగా పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నారు.

# ఘనంగా వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

- - ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర రెడ్డి




**వరంగల్ సిటీ, మార్చి 14(ప్రజాజ్యోతి):** వాగ్దేవి డిగ్రీ మరియు పీజీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం నగరంలోని బొల్లికుంట వాగ్దేవి క్యాంపస్‌లో ఘనంగా జరిగాయి. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకులు, అతిథులు భారీగా హాజరై వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి మరియు పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు మరియు సామాజిక బాధ్యతలను కూడా అలవరచుకోవాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని వారు పేర్కొన్నారు. అనంతరం పీహెచ్‌డీ పూర్తి చేసిన పరిశోధకులకు కళాశాల తరపున ఘనంగా సత్కరించి మెమెంటోలు అందజేశారు. అలాగే ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందిస్తూ అతిథులు వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. నృత్యాలు, పాటలు, నాటికలు వంటి వివిధ ప్రదర్శనలతో కళాశాల ప్రాంగణం కళకళలాడింది. విద్యార్థుల ప్రతిభకు ప్రేక్షకులు ప్రశంసలు కురిపించారు. ఈ వేడుకల్లో కళాశాల ఫౌండర్ దేవేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పంటలకు పొంచి ఉన్న ప్రమాదం

- - రైతులు అప్రమత్తంగా ఉండాలి
- - వ్యవసాయ శాఖ అధికారి నవీన్

**వెంకటాపురం,మార్చి 14 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ రాష్ట్రంలో మార్చి 16–20 తేదీల మధ్యలో చాలా జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు,బలమైన ఉరుములు, మెరుపులు, పిడుగులు, ఈదురుగాలులతో వడగళ్ల వానలు పడే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని శనివారం వ్యవసాయ శాఖ అధికారి నవీన్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.తుఫాను గరిష్ట తీవ్రత మార్చి 18–19 తేదీలలో ఉండబోతుందని,దీని కారణంగా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.రైతులు తమ పంటలను వర్షాలు,ఈదురుగాలులు,వడగళ్ల వర్షాలు నుండి రక్షించుకోవడానికి గోడౌన్, కోల్డ్,స్టోరేజ్ యూనిట్స్ లో భద్రపరచుకోవాలని సూచించారు. వర్షం కురిసే సమయంలో పిడుగులు అధికంగా ఉంటాయి,కావున వర్షం కురిసే సమయంలో ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని,వర్షాలతో పాటు ఈదురుగాలులు ఉంటాయి కాబట్టి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలియజేశారు

# మంద చంద్రయ్య కుమారుడి వివాహంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

- ♦ నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల పార్టీ అధ్యక్షులు వగలబోయిన యాదగిరి





**తరిగొప్పుల మర్చి 14 ప్రజాజ్యోతి :** తరిగొప్పుల మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు మంద చంద్రయ్య గారి కుమారుడి వివాహ వేడుకకు తరిగొప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల అధ్యక్షులు వదలబోయిన యాదగిరి యాదగిరి గౌడ్, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బృంగి శివకుమార్, తరిగొప్పుల గ్రామ ఉపసర్పంచ్ చిలువేరు మహేందర్, తరిగొప్పుల మండల రైతు విభాగం అధ్యక్షులు కల్వ రాజు, తరిగొప్పుల మండల ప్రధాన కార్యదర్శి పింగిలి ఇంద్రా రెడ్డి, తరిగొప్పుల గ్రామ శాఖ అధ్యక్షులు పండుగ కనుకయ్య, తరిగొప్పుల మండల ఉపాధ్యక్షులు సిరిగిరి దాసు, తరిగొప్పుల మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు ఎర్రవెల్లి పోచయ్య, మండల బీసీ విభాగం ఉపాధ్యక్షులు శెట్టి సదయ్య, అక్కరాజుపల్లి మాజీ సర్పంచ్ గొలుసుల రామరాజు, బొంతగట్టు నాగారం మాజీ ఎంపీటీసీ ముడికే కుమార్, అక్కరాజుపల్లి గ్రామ శాఖ ఊపాఅధ్యక్షులు వార్డ్ మెంబర్ కందారపు సంపత్ రెయిన్బో యూత్ మాజి అధ్యక్షులు అంకం రాజు ఉమ్మడి నర్మెట మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ పీఏసీఎస్ చైర్మన్, మాజీ సర్పంచ్ అర్జుల సుధాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు దామెర లూకా, సొంటెక్క కుమార్, కొండం రవీందర్ రెడ్డి, గొలుసుల రాజు, యువజన నాయకులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ల అక్రమ మార్కెటింగ్ పై కఠిన చర్యలు

- - తహశీల్దార్ వేణుగోపాల్ హెచ్చరిక



**వెంకటాపురం మార్చి 14 (ప్రజాజ్యోతి):** గ్యాస్ సిలిండర్లను అక్రమంగా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాహశీల్దారు వేణుగోపాల్ అన్నారు.ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని గ్యాస్ ఏజెన్సీలు హోటల్లో,రెస్టారెంట్లు,వాణిజ్య సంస్థల నిర్వాహకులకు మండల తహసిల్దార్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ శనివారం ఒక ప్రకటన ద్వారా హెచ్చరిక చేశారు.గత కొన్ని రోజులుగా అంతర్జాతీయ ఉద్రిక్తతల సాకుతో ఎల్పిజి గ్యాస్ కొరత ఏర్పడుతుందని వస్తున్న వదంతులను ప్రజలు ఎవరు నమ్మొద్దన్నారు.మండలంలో తగినంత గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.గృహ అవసరాల కోసం సబ్సిడీపై ఇచ్చే ఎరుపు రంగు సిలిండర్లను హోటళ్లు, టీస్టాల్స్, డాబాలు,క్యాటరింగ్ ఇతర వాణిజ్య అవసరాలకు వాడటం నిత్యవసర వస్తువుల చట్టం 1955 ప్రకారం నేరమని అన్నారు.వ్యాపార సంస్థలు తప్పనిసరిగా బ్లూ కలర్ సిలిండర్లును మాత్రమే ఉపయోగించాలని తెలిపారు.రెవెన్యూ,పోలీస్,పౌరసరఫరాల శాఖ అధికారులు మండలంలోని గ్రామాల్లో హోటళ్లు,వ్యాపార సంస్థల్లో నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు.ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే సిలిండర్లను సీజ్ చేయడంతో పాటు సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని,అవసరమైతే సదరు వ్యాపార సంస్థల ట్రేడ్ లైసెన్సులను రద్దు చేయాలని సంబంధిత శాఖలకు సిఫార్సు చేయడం జరుగుతుందని అన్నారు.కనుక మండలంలోని వినియోగదారులు ఎక్కడైనా గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్ లేదా అక్రమ నిల్వలు గమనిస్తే వెంటనే తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అదనంగా డబ్బులు వసూలు చేసే ఏజెన్సీలపై కూడా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.

# అతి వేగంతో ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

- ఆర్టీసీ డ్రైవర్ ప్రయాణికులకు గాయాలు తప్పిన పెను ప్రమాదం

కొడకండ్ల, జనగామ మార్చి 14 (ప్రజాజ్యోతి) : లారీ అతివేగంగా వచ్చి ఆర్టీసీ బస్సును ఢీకొనగా ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ తో పాటు బస్సులో ప్రయాణిస్తున్న పదిమంది వరకు ప్రయాణికులకు గాయాలైన ఘటన శనివారం తిరుమలగిరి మండలం వెలిశాల ఎక్స్ రోడ్డుకు దగ్గరలో వెలిశాల తొండ రోడ్డుపై జరిగింది. సంఘటన స్థలంలోని వివరాల ప్రకారం హనుమకొండ డిపోకు చెందిన టి.జి 15 జెడ్ 0055 నంబర్ గల హనుమకొండ తిరుమలగిరి రూట్ బస్సు కొడకండ్ల మీదుగా మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో కోడకండ్ల పరిధి దాటి వెలిశాల ఎక్స్ రోడ్డు నుండి తిరుమలగిరి కి వెళ్తున్న క్రమంలో హైదరాబాదు నుండి భద్రాచలం వెళ్తున్న టి.జి 08 టి 2346 నంబర్ గల లారీ అతి వేగంతో వచ్చి బస్సును ఢీకొట్టగా, లారీ వేగం దాటికి బస్సు 20 మీటర్ల వరకు వెనకకు వెళ్లి మెయిన్ రోడ్డు నుండి ఎడమవైపు సైడ్ రైలింగ్ దాటి సర్వీస్ రోడ్డు వైపు తిరిగిపోయింది. ప్రమాద దాటికి బస్సు కుడివైపు బాగం మొత్తం పూర్తిగా దెబ్బతింది. లారీ సైతం డ్రైవర్ సీటు వైపు క్యాబిన్ దెబ్బతింది. ఆర్టీసీ బస్సు డ్రైవర్ కు తీవ్ర గాయాలు కాగా, లారీ డ్రైవర్ కు సైతం గాయాలైనట్లు తెలిసింది. కండక్టర్ తో పాటు బస్సులో ప్రయాణిస్తున్న పదిమంది వరకు ప్రయాణికులకు గాయాలయ్యాయి. విషయం తెలిసిన వెంటనే నాగారం సిఐ. నాగేశ్వరరావు, తిరుమలగిరి ఎస్సై వెంకట్ రెడ్డి, నాగారం ఎస్సై చిరంజీవి సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా ఆర్టీసీ బస్సు , లారీని పక్కకు జరిపించారు. సంఘటన స్థలానికి తొర్రూరు డిపో ఆర్టీసీ ట్రాఫిక్ ఇంచార్జ్ సిఐ. రజిత చేరుకొని వివరాలు సేకరించారు. ఈ ప్రమాదంలో ఎవరికి ప్రాణాపాయం లేకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





## నేటి నుంచి ఒంటిపూట బడులు

- ప్రజలకు పలు సూచనలు తెలిపిన ఖానాపురం ఎస్సై





ఖానాపురం /మార్చి 14 (ప్రజాజ్యోతి) నేటి నుంచి విద్యార్థులకు ఒంటిపూట బడులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఖానాపురం ఎస్సై రఘుపతి మండల ప్రజలకు పలు సూచనలు చేశారు. వేసవి తాపం పెరుగుతున్న దృష్ట్యా, చిన్నారులు గ్రామం సమీపంలోని నీటి కుంటలు, చెరువుల వద్దకు ఈత కోసం వెళ్లే అవకాశం ఉందన్నారు. అలాంటి సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున, తల్లిదండ్రులు పిల్లలపై నిఘా పెట్టాలన్నారు. వేసవికాలం సాధ్యమైన మేరకు చిన్నారులను మధ్యాహ్నం సమయంలో ఆరు బయటికి ఆటల పేరుతో వెళ్లకుండా చూడాలన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికపై శిక్షణ



వెంకటాపురం,మార్చి 14 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని 18 గ్రామ పంచాయితీల సర్పంచ్‌లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక శిక్షణ కార్యక్రమం శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి 24 శాఖల మండల స్థాయి అధికారులు హాజరై ప్రభుత్వ ప్రధాన పథకాల గురించి వివరించారు.తదుపరి 90 రోజులలో తమ తమ శాఖల ద్వారా అమలు చేయాల్సిన కార్యాచరణ ప్రణాళికలు,కార్యక్రమాలను అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చురుకుగా పాల్గొని,తమ తమ గ్రామాల సమస్యలు,అవసరాలను వెల్లడించారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని స్థానిక ఎంపీడీవో జిమ్మిలాల్ తెలిపారు

## నవదంపతులను ఆశీర్వదించిన కంది కృష్ణ చైతన్య రెడ్డి



చెన్నారావు పేట మార్చి 14 (ప్రజా జ్యోతి ) చెన్నారావు పేట మండల కేంద్రానికి చెందిన వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ సామాజిక సేవకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి హాజరయ్యారు. మండల ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్ – సులోచన దంపతుల కుమారుడు కార్తీక్, సాయి రచనల వివాహానికి విచ్చేసిన ఆయన, నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అయుం, దొంతి బాబు, ఎడ్ల రాజిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## పలు వివాహాలు, గృహప్రవేశాలకు హాజరైన గంగం

- . నూతన వధూవరులను ఆశీర్వదించిన కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గంగం నర్సింహారెడ్డి



నర్మెట మర్చి 14 ప్రజాజ్యోతి: నర్మెట మండల కేంద్రం లో పలు గ్రామాల్లో జరిగిన వివాహ మరియు గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నర్మెట్ట మండల కేంద్రానికి చెందిన గోపగోని యాదగిరి కుమారుడు రాకేష్ వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అలాగే మచ్చుపహాడ్ గ్రామానికి చెందిన కాసు చంద్రయ్య కుమార్తె వివాహానికి హాజరయ్యారు. ఇక బొమ్మకూరు గ్రామానికి చెందిన చీర రాజు కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. నర్మెట్ట మండల కేంద్రానికి చెందిన మడిపెద్ది స్వామి కుమార్తె వివాహం ఇటీవల జరిగిన సందర్భంగా వారి నివాసానికి వెళ్లి వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా నర్మెట్ట మండల కేంద్రానికి చెందిన జంగిటి అనిల్ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంగం నర్సింహారెడ్డి గారు నూతన వధూవరులకు అక్షింతలు వేసి వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, జిల్లా నాయకులు, మండల నాయకులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌పై తప్పుడు ఆరోపణలు సరికాదు

- ఏడవ వార్డు సభ్యురాలు కోర్ర సువాలి.



చెన్నారావుపేట మార్చి 14 (ప్రజా జ్యోతి) చెన్నారావు పేట మండలం జల్లి గ్రామంలో సర్పంచ్ యాట సుధాకర్ చేస్తున్న అభివృద్ధి పనులపై కొందరు అధికార పార్టీ నాయకులు పనిగట్టుకొని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఇలాంటి చర్యలు మానుకోవాలని ఏడవ వార్డు సభ్యురాలు కోర్ర సువాలి హితవు పలికారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... సర్పంచ్‌కు అండగా నిలిచారు.నిధులు ఇవ్వకపోయినా అభివృద్ధి బాటకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, 'ప్రజా పాలన' పేరుతో కాలయాపన చేస్తూ గ్రామాలకు ఒక్క రూపాయి నిధులు కూడా విడుదల చేయడం లేదని ఆమె విమర్శించారు. ప్రభుత్వం నుండి సహకారం లేకపోయినప్పటికీ, సర్పంచ్ సొంత కృషితో గ్రామాన్ని అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక కొందరు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.గ్రామంలో రహదారుల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి,వాహనాలకు ఆటంకం కలగకుండా పాత విద్యుత్ స్తంభాలను తొలగించి, ఎత్తైన పోల్స్ ఏర్పాటు చేస్తున్నారని,విద్యుత్ ఏఈతో మాట్లాడి పాత వైర్ల స్థానంలో కొత్త కేబుల్ లైన్లు వేయడానికి సర్పంచ్ కృషి చేస్తున్నారని తెలిపారు.గ్రామంలోని ప్రతి వీధిలో, తండాలో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకున్నట్లు ఆమె ఆధారాలతో చూపారు.అభివృద్ధిని చూసి ఓర్వలేకే కొందరు కాంగ్రెస్ నాయకులు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని,ఇప్పటికైనా ఆరోపణలు మానుకొని, ప్రభుత్వంతో మాట్లాడి గ్రామానికి నిధులు తీసుకురావాలి. లేనిపక్షంలో తండావాసులే వారికి బుద్ధి చెబుతారని తెలిపారు.అనవసర విమర్శలు పక్కన పెట్టి గ్రామ పురోభివృద్ధికి సహకరించాలని, లేదంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**వెంకటాపురం,మార్చ్ 14 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు.శనివారం ములుగు జిల్లా వెంకటాపురం మండలం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ఆడపిల్లల తల్లిదండ్రులు అమ్మాయికి పెళ్లి చేసిన వెంటనే కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకానికి దరఖాస్తు చేసుకుంటే సాధ్యమైనంత తొందరలోనే చెక్కులను అందజేస్తున్నామని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు.రాబోయే పుష్కరాల కోసం ఘాట్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు.సర్పంచులు,అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అన్నారు.పంచాయతీ సర్పంచ్ లు,వార్డుసభ్యులు కలిసి గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి గృహజ్యోతి పథకం అమలు అవుతుందా లేదా అని తెలుసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఫ్రీ కరెంటు అందేలా చూడాలని అన్నారు.ఎండాకాలం గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని,ఎక్కడైనా నీటి సమస్య ఉంటే నా దృష్టికి తీసుకొచ్చినట్లయితే ఆ సమస్య వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని తెలిపారు.ఎండాకాలం తాగునీటికి ఎవరు ఇబ్బంది పడకుండా అధికారులు,ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు.ఏప్రిల్ లో రెండో విడతలో మంజూరయ్యే ఇందిరమ్మ ఇండ్లను ఈసారి వెంకటాపురం మండలానికి అధికంగా ఇవ్వనున్నట్లు తెలిపారు.గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి కోటి యాభై లక్షల రూపాయలు మంజూరయ్యాయని అన్నారు.అనంతరం మండల వ్యాప్తంగా 31 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను సర్పంచులతో కలిసి లబ్ధిదారులకు అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సరస్వతి,స్థానిక తహసిల్దార్ వేణుగోపాల్,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మల్లయ్య,విష్ణు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రీన్ స్టార్ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం

- గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యశ్రీ రావడం ఎంతో శుభ సూచకం



**నర్సంపేట మార్చి 14 (ప్రజా జ్యోతి)** నర్సంపేట పట్టణంలోని గ్రీన్ స్టార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో న్యూరాలజీ యూరాలజీ విభాగాలకు ఆరోగ్యశ్రీ సేవలను న్యూరాలజీ విభాగం డాక్టర్ అమృత్ రెడ్డి డాక్టర్ శ్రీ చరణ్ యూరాలజీ విభాగం డాక్టర్ రఫీ అజ్మల్ గార్లు గ్రీన్ స్టార్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లెక్కల విద్యసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యూరో విభాగంలో రక్తం గడ్డ కట్టడం, పక్షవాతం లాంటి జబ్బులకు న్యూరోలో, కిడ్నీ లో రాళ్లు ఇన్ఫెక్షన్ మూత్ర సంబంధిత వ్యాధులు ఆరోగ్యశ్రీ లో వర్తిస్తాయని నర్సంపేట నియోజకవర్గంలో ఆరోగ్యశ్రీలో ఈ విభాగాలు రావడం ఈ ప్రాంత పేద మధ్యతరగతి కుటుంబాలకు ఖరీదైన కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందుబాటులో ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ సర్జన్ డాక్టర్ బాలరాజు, చెస్ట్ ఫిజీషియన్ డాక్టర్ రాహుల్ పడాల, రేడియాలజిస్ట్ డాక్టర్ హఫీజ్,ఆరోగ్య మిత్ర కుమార్,9 వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తి దుష్యంత్ రెడ్డి 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక పై మండల స్థాయి శిక్షణ సమావేశం



**మంగపేట మార్చి14 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక పై శనివారం మంగపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయితీ అధికారి కొండ వెంకయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.భద్రు నాయక్ అధ్వర్యంలో పత్యేక అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు మండల స్థాయి శిక్షణ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక పై ఆయా శాఖల వారీగా అమలు అవుతున్న పథకాలు వాటి పనితీరు సంభందిత అధికారులకు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మండల వ్యవసాయ అధికారి చేరాలు మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో చేపట్టు కార్యక్రమాలు వ్యవసాయ యంత్రీకరణం, రైతు భరోసా, రైతు బీమాకు అర్హతలు, ఖరీఫ్ లో పచ్చిరొట్ట వేయడం, ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం లాంటి విషయాలు తెలియజేశారు,అటవీ శాఖ రేంజ్ అధికారి ఎమ్.అశోక్ కుమార్ మాట్లాడుతూ అటవీ శాఖలో చేయు పనులు గురించి వివరాలు తెలిజేస్తూ ఫారెస్ట్ యాక్ట్, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా, నర్సరీ లు, అటవీ లోకి ప్రవేశం వంటి వివరాలు తెలియజేశారు, పోలీస్ శాఖ మంగపేట స్టేషన్ హౌస్ అధికారి టి.వి.ఆర్ సూరి మాట్లాడుతూ బాల్యవివాహాలు జరుగు సమయంలో పోలీస్ వారి పాత్ర గురించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు వాటికీ గల శిక్షలు, పలు సెక్షన్ లు తెలియజేశారు, రెవెన్యూ శాఖ మండల తహశీల్దార్ తోట రవీందర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ఎన్ఎఫ్బిఎఫ్, కల్యాణ లక్ష్మి, రేషన్ కార్డుల మంజూరి, ఆర్ఓఎఫ్ఆర్, వ్యవసాయం భూములు, వంటి వివరాలు తెలియజేశారు, విద్యుత్ శాఖ మండల ఎలక్ట్రిసిటీ ఏఈ అధికారి కృష్ణరావు మాట్లాడుతూ గృహ జ్యోతి, మీటర్ కనెక్షన్, కరెంట్ సమస్యలు వాటి పరిష్కారం, లో ఓల్టెజ్ సమస్యకు పరిష్కారం, విద్యుత్ లైన్ వేయుట లో అటవీ శాఖ అనుమతులు వంటి వివరాలు తెలియజేశారు, ఐకేపీ ఏపిఎమ్ మాట్లాడుతూ మహిళా సంఘాలు 1190 సంఘాలకు సంబందించి శ్రీ నిధి, మహిళా సంఘాలు బస్సు లు నడుపుట, బ్యాంకు లింకేజి స్కీమ్ వివరాలు తెలిజేశారు.సీడీపీఓ ప్రేమలత మాట్లాడుతూ బాల్య వివాహాలు, దివ్యాంగులు, మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య, మహిళా సాధికత వంటి వివరాలు తెలియజేశారు.ఏఈ యాకన్న, ఏఈ ఆర్డబ్లూఎస్ మాట్లాడుతూ మండలంలో త్రాగు నీటి సమస్యలు, ఓహెచ్ఎస్ఆర్, పైప్ లైన్ వంటి వివరాలు తెలియజేశారు. ఏఈ హోసింగ్ మనస్విని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరి, వాటి పురోగతి వివరములు తెలిజేశారు.ఎన్ఆర్ఈజిఎస్ ఏపిఓ అంకుష్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకములు, జాబ్ కార్డులు, ఉపాధి పనులు 125 పని దినాలు, చేక్ డ్యామ్ ల నిర్మాణం, నర్సరీ లు వంటి వివరాలు తెలియజేశారు.ఈ సమావేశానికి గ్రామ ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ తోట రవీందర్, వ్యవసాయ అధికారి చేరాలు, అటవీ శాఖ రేంజ్ అధికారి ఎమ్.అశోక్ కుమార్, మంగపేట స్టేషన్ హౌస్ అధికారి టి.వి.ఆర్ సూరి, ఎలక్ట్రిసిటీ ఏఈ అధికారి కృష్ణరావు, ఏఈ ఆర్డబ్లూఎస్ యాకన్న, ఏఈ పిఆర్ నీహిత్, మండల పంచాయతీ అధికారి గుగులోత్ మహేందర్, సీడీపీఓ ప్రేమలత, హాస్టల్ వార్డెన్స్, ఐకేపీ ఏపీఎం, ఐకేపీ సిసి లు, పంచాయతీ కారదర్శులు హాజరైనారు.

## ఆరెగూడెం యూత్ కమిటీకి క్రికెట్ కిట్లు పంపిణి

- ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 14 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం అరేగూడెం గ్రామంలో శనివారం స్థానిక యూత్ అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు, యూత్ కమిటీ సభ్యులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ల ను పంపిణి చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఐత రామ్ చందర్, తోట నర్సింగం, పెరటి యాదవ రెడ్డి,స్థానిక సర్పంచ్ బల్లకారి యాకయ్య, మాజీ సర్పంచ్,పెండ్లి సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ కంటరి బిక్షపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు కడుదుల నర్సింహా, వార్డ్ నెంబర్ లు యర కుమారస్వామి, వాడికిలా లక్ష్మయ పార్టీ ముఖ్య నాయకులు ఎంగిలి అనిల్, ముస్కు మోహన్ రెడ్డి, తుమ్మల పల్లి రాజు, వాడికేలా మహేందర్,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న సర్పంచ్



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 14** గణపురం మండల కేంద్రానికి చెందిన రౌతు మాణిక్యం కవిత దంపతుల కుమారుడు ప్రణీత్, స్వాతి దంపతులను గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లు శనివారం ఆశీర్వదించారు. భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎండి షమా పాష, గుజ్జ గంగాధర్ రావు, బత్తిని శివశంకర్ గౌడ్, వైనాల వెంకన్న, ఓరుగంటి వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## “పది” పరీక్ష.. తొలిరోజు ప్రశాంతం



**మంగపేట మార్చి 14 ప్రజాజ్యోతి:** మండలంలో పదో తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయి. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన పరీక్షలు మధ్యాహ్నం 12.30 వరకు జరిగాయి. మండలంలోని మూడు సెంటర్లలో 378 మంది విద్యార్థులకు గాను 378 మంది హాజరై 100% హాజరు శాతం అయ్యారని ఎంఈఓ పోదెం మేనక తెలిపారు. ఎలాంటి మాస్ కాపియింగ్ జరగకుండా స్థానిక ఎస్సై టి.వి.ఆర్ సూరి అధ్వర్యంలో పరీక్ష సెంటర్ల వద్ద 144 సెక్షన్ విధించి పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు.

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి మార్చ్ 14 ప్రజా జ్యోతి** రాయపర్తి మండలం,కొలన్ పల్లి గ్రామానికి చెందిన జక్కుల సారంగం–స్వర్ణలత దంపతుల కుమార్తె రాగనందిని–రాకేష్ ల వివాహ మహోత్సవ వేడుకలో శనివారం పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు వివాహ వేడుకలలో పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపినరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి.ఈ వేడుకల్లోమండల సీనియర్ నాయకుడు టిఎం కృష్ణమాచార్యులు,ఏసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,మండల పార్టీ నాయకుడు మునవత్ రవి,గజ్జీ వెంకన్న, కొలన్ పల్లి గ్రామా ఉప సర్పంచ్ శ్రీధర్ రాయపర్తి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పీరని ప్రవీణ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య అవసరాలకు డొమెస్టిక్ గ్యాస్ నిషేధం

- తహశీల్దార్ తోట రవీందర్

**మంగపేట మార్చి 14 ప్రజాజ్యోతి:** గృహ అవసరాల కోసం సబ్సిడీపై ఇచ్చే ఎరుపు రంగు డొమెస్టిక్ సిలిండర్లను హోటళ్లు, టీ స్టాల్స్, దాబాలు, క్యాటరింగ్ మరియు ఇతర వాణిజ్య అవసరాలకు వాడటం నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం నేరం అని మండల తహశీల్దార్ తోట రవీందర్ అన్నారు. గత కొన్ని రోజులుగా అంతర్జాతీయ ఉద్రిక్తతల సాకుతో ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడుతుందని వస్తున్న వదంతులను ప్రజలెవరూ నమ్మవద్దని, మండలంలో తగినంత గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.వాణిజ్య వ్యాపార సంస్థల అవసరాలకు నీలం రంగు కమర్షియల్ సిలిండర్లే మాత్రమే వినియోగించాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్ మరియు పౌర సరఫరాల శాఖ అధికారులు అధ్వర్యంలో మండలంలోని హోటళ్లు, వ్యాపార సంస్థల్లో నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, నిబంధనలు ఉల్లంఘిస్తే సిలిండర్లను సీజ్ చేయడంతో పాటు, సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, సదరు వ్యాపార సంస్థల ట్రేడ్ లైసెన్సులను రద్దు చేయాలని సంబంధిత శాఖలకు సిఫార్సు చేయడం జరుగుతుందని మండలంలోని వినియోగదారులు ఎక్కడైనా గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్ లేదా అక్రమ నిల్వలు గమనిస్తే వెంటనే తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగలరు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అదనంగా వసూలు చేసినా ఏజెన్సీలపై కూడా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

# హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ పోస్టర్ విడుదల

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ కలెక్టరేట్ మార్చి 14 (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ చాంబర్లో శనివారం హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం విడుదల చేసిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గణేష్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలపై ఆసక్తి కలిగిన బాలబాలికలు మండల మరియు జిల్లా స్థాయిలో నిర్వహించే శారీరక పరీక్షల్లో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వరంగల్ జిల్లా నుండి అత్యధిక మంది విద్యార్థులు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. మండల స్థాయిలో శారీరక పరీక్షలు ఈ నెల 13 నుండి 17 వరకు, జిల్లా స్థాయిలో మార్చి 28 నుండి ఏప్రిల్ 1 వరకు నిర్వహించ బడతాయని కలెక్టర్ తెలిపారు. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు 01 సెప్టెంబర్ 2017 నుండి 31 ఆగస్టు 2018 మధ్య జన్మించినవారు అయి ఉండాలని పేర్కొన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రాంరెడ్డి, డిఎఓ అనురాధ, డీసీఓ నీరజ, డివైడబ్లుఓ అనిల్, ఆర్టీవోలు సుమ, ఉమారాణి తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎల్పీజీ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి కొరత లేదు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ కలెక్టరేట్ మార్చి 14 (ప్రజా జ్యోతి):** జిల్లాలో ఎల్పీజీ సిలిండర్ల సరఫరా విషయంలో ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం సహజ వాయువు మంత్రిత్వ శాఖ స్పష్టతనిచ్చిందని పేర్కొన్నారు. కొంతమంది వినియోగదారులు సిలిండర్ల కొరత వచ్చే అవకాశం ఉందని భావించి ముందుగానే ఎల్పీజీ సిలిండర్లు బుక్ చేసుకోవాలని అనుకుంటున్నారని తెలిపారు. ఇది కేవలం అపోహ మాత్రమేనని అన్నారు. గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ల సరఫరా సాధారణంగా సగటున 2.5 రోజులలోపే జరుగుతోందని తెలిపారు. అందువల్ల వినియోగదారులు భయపడాల్సిన అవసరం లేదని, ముందుగానే బుకింగ్ చేయడం లేదా సిలిండర్లను నిల్వ ఉంచడం అవసరం లేదని సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనవకుండా సాధారణ విధానంలోనే ఎల్పీజీ సిలిండర్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఏఎంసి చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య



**మహాముత్తారం,మార్చి 14 . ప్రజాజ్యోతి**ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ధరమ్ సోత్ సుజాత శ్రీనివాస్ ల కూతురు సుమలత – తిరుపతిల వివాహ వేడుకల్లో ఏఎంసి చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, జిల్లా కాంగ్రెస్ మహిళా జనరల్ సెక్రెటరీ కుంభం స్వప్నారెడ్డి, మహదేవ్పూర్ మండల మహిళా అధ్యక్షురాలు బందెల సత్తమ్మ బోర్లగూడెం ఉపసర్పంచ్ సాంబశివారెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచల రామయ్యకు గోటి తలంబ్రాలు అందచేసిన శ్రీ రామదాసు సేవ సమితి



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 14** గణపూర్ మండలం ధర్మారావుపేట గ్రామం నుండి శుక్రవారం భద్రాచలం గోటి తలంబ్రాలను తీసుకెళ్లిన శ్రీ రామదాసు సేవ సమితి ఆకుల సుభాష్ ఆధ్వర్యంలో ఆలయ ఏ ఈ ఓ శ్రవణ్ కుమార్ గారికి అందించడం జరిగిందని భూపాలపల్లి జిల్లా తో పాటు హన్మకొండ,ములుగు జిల్లా సేవ సమితి సభ్యులు సుమారు 150 మంది ఈ తలంబ్రాల అప్పగింత కార్యక్రమంలో పాల్గొన్నారని ఉమ్మడి జిల్లా బాద్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు తనీషా మందిరం నుండి భద్రాచలం పుర విధులలో రామ నామ స్మరణ తో శోభయాత్రగా వెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి సీతమ్మకు చీర సారే పూలు పండ్లు రామయ్యకు పట్టు వస్త్రాలు సమర్పించారన్నారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా బాద్యులు బెనికి రాజేందర్ ఆకుల దామోదర్ కురిమిళ్ల తిరుపతి దూలం శంకర్ పనికేల వసంత జీడీ స్వర్ణలత కేశెట్టి స్వామి ములుగు జిల్లా బాద్యులు సకినాల వజ్ర ఆవుల సుశీల హన్మకొండ జిల్లా బాద్యులు నాయిని సుమలత నాగరాజు నిలబోయిన రజిత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కన్నాయిగూడెంలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు – తహసీల్దార్ సయ్యద్ సర్వేర్



**కన్నాయిగూడెం, మార్చి 14(ప్రజా జ్యోతి న్యూస్) :** ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మండలంలో గ్యాస్ సిలిండర్ల కొరత ఉందని వస్తున్న వార్తలు అసత్యమని తహసీల్దార్ సయ్యద్ సర్వేర్ తెలిపారు. ప్రభుత్వం ద్వారా మండలానికి సరిపడా గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. కొంత మంది కావాలని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,గ్యాస్ ఏజెన్సీల ద్వారా సకాలంలో సిలిండర్ల సరఫరా జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా, ఎవరైనా బ్లాక్ మార్కెట్‌లో గ్యాస్ సిలిండర్లు విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంపై పర్యవేక్షణ కోసం ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ సయ్యద్ సర్వేర్ వెల్లడించారు.

# మండలంలో ప్రశాంతంగా ప్రారంభమైన 10 పరీక్షలు

- 449 మంది విద్యార్థులకు గాను ఇద్దరు గైర్హాజర్
- పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ విజయ లక్ష్మి







**గణపురం ప్రజాజ్యోతి మర్చి 14** గణపురం మండలంలో 10 పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల వ్యాప్తంగా మొత్తం 449 మంది పదో తరగతి విద్యార్థులు ఉండగా చెల్పూర్ సెంటర్ లో 227 మంది, గణపురం మోడల్ పాఠశాలలో 222 మంది విద్యార్థులు ఉండగా శనివారం పరీక్షలకు 447 మంది హాజరయ్యారు. రెండు సెంటర్లలోనూ ఒక్కరు చొప్పున పరీక్షలకు గైర్హాజరయ్యారు మోడల్ పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని జడ్పీ సీఈవో విజయలక్ష్మి పరిశీలించారు. పదవ తరగతి పరీక్ష కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. మంచినీరు. మెడికల్. తదితర విద్యార్థులకు సరిపోను వసతులు కల్పించాలని ఆదేశించారు. మొదటిరోజు పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం కాగా గణపురం ఎస్ఐ బొరగాల అశోక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నిర్భయ నిధి కింద 'ములుగు' జిల్లా ఎంపిక

- మంత్రి సీతక్కకి ములుగు జిల్లా మహిళా సోదరీమణుల పక్షాన కృతజ్ఞతలు
- కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు చిటమట రఘు



**ఏటూర్ నాగారం మార్చి 14 ప్రజా జ్యోతి** నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభుత్వం “మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు” కార్యక్రమాన్ని చేపట్టి. దీంట్లో భాగంగా కేంద్ర శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు అన్నపూర్ణ దేవి ని ఒప్పించి మెప్పించి తెలంగాణలోని ములుగు జిల్లాను ఎంపిక చేయడానికి కృషి చేసిన మంత్రివర్యులు సీతక్క కి ఏటూర్ నాగారం మండల పార్టీమాజీ అధ్యక్షుడు చిటమట రఘు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ పథకం ద్వారా ములుగు జిల్లాలో మహిళలు, బాలికల భద్రత, గౌరవం, రాకపోకల సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు జెండర్-రెస్పాన్సివ్ మౌలిక సదుపాయాలు, మెరుగైన నిఘా డి వ్యవస్థలు, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలను ఏర్పాటు చూస్తున్నందుకు కృషి చేసినందుకు, మహిళా సాధికారత, భద్రత విషయంలో మంత్రి సీతక్క చూపిస్తున్న చొరవను అభినందిస్తూ.. కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళల రక్షణనుకు మరింత బలోపేతం చేయడం, హర్షం వ్యక్తం చేయడం జరిగింది

# ఉపాధి హామీ చట్టాన్ని మార్చడం కూలీల పొట్ట కొట్టడమే

- చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 14** కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి కూలీల పొట్టలు కొట్టేందుకే నని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. శనివారం మండలంలోని గాంధీ నగర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలను సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ. ఇటీవల కాలంలో మోడీ సర్కారు పార్లమెంటులో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి దాని స్థానంలో బీబీ రాంజీ చట్టాన్ని తీసుకురావడం ఉపాధి కూలీలకు వ్యతిరేకమైన చట్టమన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే విబి రాంజీ చట్టాన్ని రద్దుచేసి యధావిధిగా ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో కేంద్ర ప్రభుత్వం 80% శాతం నిధులు ఇచ్చి రాష్ట్రాలను 20 శాతం నిధులు భరించమని చెప్పేదని. ఇప్పుడు వచ్చిన విబి రాంజీ చట్టంలో 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చి 40 శాతం నిధులు రాష్ట్రాలను భరించమంటుందన్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయడం తప్ప ఇంకొకటి కాదని విమర్శించారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం సిఎస్టి జిఎస్టి పేర్లతో రాష్ట్రాల నుంచి అధిక నిధులు వసూలు చేసి తిరిగి రాష్ట్రాలకు ఇవ్వక పోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇలాంటి పరిస్థితులలో రాష్ట్రాలు 40 శాతం నిధులు భరించి ఉపాధి చట్టాన్ని నడపలేవు. అందుకోసం యధావిధిగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి తోడు మోడీ సర్కారు 29 కార్మిక చట్టాలను నాలుగు కూలీలుగా చేసి కార్మికులకు వ్యతిరేకంగా యజమానులకు అనుకూలంగా మార్చడం పాత కార్మిక చట్టాలనే కొనసాగించాలని కోరారు. విద్యుత్ సవరణ చట్టం చట్టం ద్వారా స్మార్ట్ మీటర్లు పెట్టడం, కేంద్రమే విద్యుత్తు రేట్లు పెంచడం, ఉచిత కరెంటును ఎత్తివేసే అటువంటి కుట్ర ఇందులో దాగుందన్నారు, చెరువులకు పొలాలకు మీటర్లు పెట్టే అటువంటి విధానము మోడీ సర్కారు తీసుకొస్తుదన్నారు, వ్యవసాయ బావులకు దగ్గర మీటర్లు పెట్టి కరెంటు బిల్లు భారీగా పెంచి రైతులకు నష్టం చేసేటటువంటి పరిస్థితి కనపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గృహ వినియోగానికి 200 యూనిట్ల కరెంటు వ్యవసాయపు పనులకు వాడే అటువంటి ఉచిత కరెంటును ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి చేయడం అన్యాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటయు రాష్ట్ర కార్యదర్శి వెంకటేశం. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న రాజేందర్, నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ నిర్వహణపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

- గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్
- ప్రజా పాలనలో ఘనంగా వన మహోత్సవం



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 14** నర్సరీల నిర్వహణపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని గణపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు.గణపురం మండల కేంద్రంతో పాటు సీతారాంపురం గ్రామ పంచాయతీలో.ప్రజా పాలన –ప్రగతి ప్రణాళికా 99,రోజుల కార్యక్రమం లో భాగంగా వన మహోత్సవ నర్సరీ కార్యక్రమాన్ని సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్,సీతారాంపురం సర్పంచ్ తోట రాకేష్.ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీ పనులను పకడ్బందీగా చేపట్టాలని రోజుకు రెండు సార్లు నీళ్లు పట్టాలని.గ్రామ ప్రజలకు నాణ్యమైన మొక్కలు అందించాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓరంగంటి కృష్ణ గౌడ్.వార్డు సభ్యులు కోడెపాక అనిల్. ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి. గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# లింగాపురం గ్రామంలో నాగమయ్య దేవాలయానికి భూమిపూజ



**చెన్నారావు పేట మార్చి 14 (ప్రజా జ్యోతి (** లింగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన నాగమయ్య దేవాలయానికి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించడం జరిగింది లింగాపురం గ్రామానికి చెందిన గుర్రం సాంబయ్య – బుచ్చమ్మ దంపతులు దేవాలయం నిర్మాణానికి స్థలం ఇవ్వగా లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ తమ తల్లి తప్పేట లక్ష్మి జ్ఞాపకార్థం తన సొంత ఖర్చులతో దేవాలయం నిర్మించడానికి భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో లింగాపురం సర్పంచ్ పురం అనిత రాంబాబు,చిన్న గురిజాల సర్పంచ్ రాగిరి కమలాకర్,విభూది శివకుమార్,మాజీ సర్పంచులు మందాటి కుమారస్వామి, అమిరెడ్డి శంకరయ్య,మాజీ ఎంపీటీసీ అజ్మీర నంద్యా నాయక్,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ మేరుగు యాకయ్య,దుంకదువ్వ రంజిత్,గోపతి కొమురయ్య,తలబోయిన రాజు,వెంగళదాసు రామ్మూర్తి,లక్ష్మినారాయణ, ఎలుగోయ అశోక్,ఇందూరి రాజు,ముత్యాల శ్రీనివాస్,నామోజు భాస్కర్,బ్రాహ్మచారి,రాయరాకుల కర్ణాకర్,ఆరెల్లి కుమారస్వామి,బొడ్డుపెల్లి కుమారస్వామి,చీకటి చిరంజీవి, తప్పేట సూరయ్య, స్వామి,కారోబార్ లచ్చన్న,ఎఫ్ఏ తప్పేట రమేష్,చిప్ప భీమ రాజు,బొంత బిక్షపతి,తాళ్లపెల్లి కట్టయ్య,తప్పేట చరణ్,పూజారులు శివకృష్ణ చారి,కౌశిక్,గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఏఎమ్మార్ సిఎండి ఏ.మహేష్ రెడ్డికి డాక్టరేట్



**ప్రజాజ్యోతి –మల్హార్ రావు. మార్చి 14.** ప్రముఖ వ్యాపారవేత్త,ఆధ్యాత్మికతత్పరులు, సమాజ సేవకులు,ఏ.యం.ఆర్ సంస్థల చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆల్లూరు మహేష్ రెడ్డిని గౌరవ డాక్టరేట్ వరించింది.లోకమాన్య బాల గంగాధర్ తిలక్ పేరుతో 1921లో, అంటే 105 సంవత్సరాల క్రితం ప్రారంభించబడిన తిలక్ మహారాష్ట్ర విద్యాపీఠ్ విశ్వ విద్యాలయం మహేష్ రెడ్డిని ఈ డాక్టరేట్ తో సత్కరించింది. శనివారం పుణెలోని సంస్థ ప్రాంగణంలో జరిగిన విద్యాలయ 44వ స్నాతకోత్సవంలో మహేష్ రెడ్డి గౌరవ డాక్టరేట్ ని అందుకున్నారు.ఆయనతో పాటు గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలపై మూడు రోజులపాటు సెమినార్.!

- ఆహ్వానం అందుకున్న ఆర్టీఐ జిల్లా కోకన్వీనర్ కుమార్ యాదవ్



**ప్రజాజ్యోతి– మల్హార్ రావు. మార్చి 14** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 25,డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ కేంద్రంలో ఈ నెల 16,17,18 మూడు రోజులపాటు ప్రభుత్వ పథకాలపై (వర్క్ షాప్) సెమినార్ నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఎన్జీవోల పాత్ర ఉన్నందున యునైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ క్యాంపియన్ తెలంగాణ ద్వారా ఆర్టీఐ కాటారం డివిజన్ ఇంఛార్జి,భూపాలపల్లి జిల్లా కోకన్వీర్ చింతల కుమార్ యాదవ్, కు ఆహ్వానం అందుకున్నారు. మూడు రోజులపాటు నిర్వహించే సెమినార్ కు ఎంపికైనట్లుగా రాష్ట్ర ఆర్గనైజర్ యం. వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వర్క్ షాప్ ప్యాకల్టీలచే నిర్వహించునట్లుగా తెలిపారు.

# సాగునీరు – విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి

- రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 14 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో పంటల పరిస్థితి, సాగునీటి అందుబాటు, విద్యుత్ సరఫరా అంశాలపై శనివారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి పారుదల, ఎన్‌పీడీసీఎల్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి జిల్లాలో సాగులో ఉన్న పంటల స్థితిగతులను వివరంగా చర్చించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు తగిన విధంగా సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నీటి వనరులు, నీటి వినియోగ నిర్వహణ ప్రణాళికలను సిద్ధం చేసి అందించాలని, ఆయకట్టుల పరిధి, కాలువల సామర్థ్యం వంటి వివరాలను సమర్పించాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా నిరంతరంగా అందించాల్సిందిగా ఎన్‌పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా వ్యవసాయ అధికారులు గ్రామస్థాయిలో పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలన్నారు. రైతులకు అవసరమైన సహాయం అందించేందుకుగాను అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, వారానికి రెండు రోజులు తప్పనిసరిగా సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో డీఏఓ అంబికా సోనీ, నీటిపారుదల ఎస్ఈ సీతారాం, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలో పెంచుతున్న మొక్కలకు రెండు పూటలా నీళ్లు పట్టాలి.

- ♦ సర్పంచ్ గడ్డం క్రాంతి రణదేవ్



**ప్రజాజ్యోతి –మల్హార్ రావు. మార్చి 14** నర్సరీలో పెంచుతున్న మొక్కలకు రెండు పూటలా నీళ్లు పట్టాలని మండలంలోని చిన్నతూండ్ల సర్పంచ్ గడ్డం క్రాంతి రణదేవ్ ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం చిన్నతూండ్ల గ్రామపంచాయతీ పరిధిలో వన మహోత్సవం నర్సరీనీ సర్పంచ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రతిరోజు రెండు పూటలా మొక్కలకి నీరు పట్టించి మొక్కలను కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్,నర్సరీ వాషర్ మహేందర్ రావు,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కల నెరవేరింది

- అంటూ ఆనందం వ్యక్తం చేసిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు
- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ సహాయం వల్ల ఇల్లు కట్టుకోగలిగాము



**ఏటూర్ నాగారం మార్చి 14 ప్రజా జ్యోతి** సొంత ఇంటి కల నెరవేరింది అంటూ ఆనందం వ్యక్తం చేసిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ సహాయం వల్ల ఈ రోజు ఇల్లు కట్టుకోగలిగాము..నిరుపేదరికంతో జీవితంలో సొంతగా ఇల్లు కట్టుకుంటామని ఊహించుకోలేకపోయాము. అన్నారు.మంత్రి సీతక్క కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలియజేస్తున్న లబ్ధిదారులు మండల నాయకులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలం,రోహీర్ గ్రామంలోని సోదారి నగ్మా – రాజశేఖర్ ఇల్లు ను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో గంపల శివ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, మండల సోషల్ మీడియా సోదారి హరీష్, సర్పంచ్ కావిరి అర్జున్,గ్రామ కమిటీ అధ్యక్షులు కావిరి మొండయ్య, మాజీ వార్డ్ మెంబెర్ కొండగొర్ల నర్సింహులు, సోదారి రాజేష్,పూతల ఉషా రాణి,ఆనంద్, దుర్గం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోగులకొండ మల్కయ్య మృతి తీరని లోటు

- ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 14 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం రాగన్న గూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పోగులకొండ మల్కయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం ను అందించినఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, మండల పార్టీ నాయకులు లేత కుల రంగా రెడ్డి, ఐత రామ్ చందర్, పెరటి యాదవ రెడ్డి, చందు లక్ష్మన్ పార్టీ ముఖ్య నాయకులు కంది ప్రభాకర్, రాజిరెడ్డి, రెంటల రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా సర్పంచ్‌లకు శిక్షణ కార్యక్రమం

**ఏటూర్ నాగారం మార్చి 14 ప్రజా జ్యోతి**

ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏటూరునాగారం మండల కేంద్రంలో అన్ని శాఖల మండల అధికారులతో కలిసి సర్పంచ్‌లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 99 రోజుల ప్రణాళిక అమలు గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు సర్పంచ్ ల పాత్ర పై ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రేమ లత పాల్గొని మాట్లాడుతూ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా మహిళలు పిల్లల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు, సేవల గురించి వివరించారు. ముఖ్యంగా ఈ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న సఖి వన్ స్టాప్ సెంటర్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, వంటి విభాగాల ద్వారా మహిళలు, బాలికలు పిల్లలకు అందిస్తున్న సేవలను వివరించారు.మహిళలు ఎదు



ర్కొనే గృహ హింస, వేధింపులు, అత్యాచారం వంటి సమస్యల సందర్భంలో సఖి కేంద్రం ద్వారా అందించే వైద్య సహాయం, న్యాయ సహాయం, (కౌన్సెలింగ్), తాత్కాలిక ఆశ్రయం వంటి సేవలను సర్పంచ్‌లకు వివరించారు. అలాగే ప్రమాదంలో ఉన్న లేదా సహాయం అవసరమైన పిల్లల కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ద్వారా 24 గంటల పాటు సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మహిళల సాధికారత, అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల గురించి సమాచారం అందించడం మహిళల సమస్యలకు పరిష్కార మార్గాలను చూపించడం జరుగుతుందని వివరించారు. ఈ 99 రోజుల ప్రణాళికలో భాగంగా ముఖ్యంగా ఇప్పటి వరకు అంగన్వాడీ కేంద్రాలలో నమోదు కాని చిన్నారులను గుర్తించి వారిని అంగన్వాడీ సేవలలో చేర్చడం, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు అందించే పోషకాహార సేవలను బలోపేతం చేయడం, పిల్లల ఆరోగ్యం మరియు పోషణపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని తెలిపారు. అలాగే గ్రామ స్థాయిలో సర్పంచ్‌లు మరియు ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముఖ్య పాత్ర పోషించాలని, మహిళలు పిల్లలకు సంబంధించిన సమస్యలను గుర్తించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర శాఖల మండల అధికారులు కూడా తమ తమ శాఖల ద్వారా అమలు చేయబోయే 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలు, కార్యక్రమాలు లక్ష్యాలను సర్పంచ్‌లకు వివరించారు. గ్రామాభివృద్ధి, సంక్షేమం, ఆరోగ్యం, విద్య వంటి రంగాల్లో సమన్వయంతో పనిచేస్తూ ఈ ప్రణాళికను విజయవంతం చేయాలని వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపెర్వైసర్ శ్రీవిద్య, వసంత మరియు బాలల పరిరక్షణ విభాగం అధికారి రాజు సఖి కౌన్సిలర్ కల్పన, చైల్డ్ హెల్ప్ లైన్ సూపెర్వైసర్ విక్రమ్,పాల్గొన్నారు.

## హోటళ్లలో డొమెస్టిక్ గ్యాస్ వినియోగంపై ఆకస్మిక తనిఖీలు

- 11 సిలిండర్లు స్వాధీనం

**ఏటూరు నాగారం, మార్చి 14 ప్రజా జ్యోతి** వెస్ట్ ఏషియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు కమర్షియల్ గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని ఏటూరు నాగారం మండల కేంద్రంలోని హోటళ్లు, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో డొమెస్టిక్ గ్యాస్ వినియోగంపై రెవెన్యూ మరియు పోలీసు అధికారులు సంయుక్తంగా శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో మండల కేంద్రంలోని పలు హోటళ్లను పరిశీలించగా మొత్తం 9 హోటళ్లలో 11 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగిస్తున్న సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకుని సంబంధిత హోటల్ యాజమాన్యాలపై 6A కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా అధికారులు మండలంలోని అన్ని హోటల్ యాజమాన్యాలకు ఇంటి అవసరాల కోసం సరఫరా చేసే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగించరాదని కఠినంగా సూచించారు. ఈ తనిఖీల్లో తహశీల్దార్ జి. జగదీశ్వర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. శ్రీనివాస్, నాయబ్ తహశీల్దార్ బీఆర్ చంద్ర వర్మ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు చి. కిరణ్ కుమార్, కె. దనలక్ష్మి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.అధికారులు తెలిపారు మండలంలో ఇంటి అవసరాలకు సరఫరా చేసే గ్యాస్ సిలిండర్ల నిల్వలు ప్రస్తుతం సంతృప్తికరంగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి అపోహలు లేదా ఆందోళనకు గురికావద్దని సూచించారు. అవసరమైన వారు యథావిధిగా గ్యాస్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. అలాగే గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పుట్ట రూపంలో వెలిసిన ఎల్లమ్మ తల్లి ఆలయ స్లాబ్ పనుల ప్రారంభం



**ఏటూరునాగారం మార్చి 14 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో స్థానిక రామాలయం సమీపంలో పుట్ట రూపంలో స్వయంభూగా వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణంలో నేడు అత్యంత కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ఇక్కడ పుట్టనే సాక్షాత్తు శక్తి స్వరూపంగా భావించి భక్తులు పూజలు నిర్వహిస్తుంటారు. నేడు ఈ పవిత్ర అమ్మవారి ఆలయ ప్రధాన మండపానికి స్లాబ్ వేసే పనులను ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఘనంగా ప్రారంభించారు.గత సర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ, ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణ బాధ్యతను కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు భుజాన వేసుకున్నారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు ఆలయ నిర్మాణంలో ప్రధాన ఘట్టమైన స్లాబ్ పనులను ప్రారంభించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారుపుట్ట రూపంలో అమ్మవారి మహిమ ఏటూరునాగారంలో పుట్ట రూపంలో వెలిసిన అమ్మవారి మహిమ చుట్టుపక్కల గ్రామాల్లో కూడా ఎంతో ప్రసిద్ధి. అటువంటి పవిత్ర పుట్టకు రక్షణగా, భక్తులు సౌకర్యవంతంగా మొక్కులు చెల్లించుకునేలా ఆలయాన్ని నిర్మిస్తున్నారు.కాకులమర్రి దంపతులు స్వయంగా నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ, ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. నేడు స్లాబ్ వేసే కార్యక్రమం సందర్భంగా పుట్ట వద్ద ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి గ్రామానికి అంతా మేలు జరగాలని ప్రార్థించారు.ఎన్నికల వాగ్దానం మేరకు ఆలయ పనులను వేగంగా పూర్తి చేసి, అతి త్వరలోనే భక్తులందరికీ అందుబాటులోకి తీసుకువస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామాలయం గుడి చైర్మన్ అల్వాల శ్రీనివాస్ గారు, దన్నపు నేని కిరణ్, మాజీ ఎంపీటీసీ కుమ్మరి చంద్రబాబు, వార్డు సభ్యులు కొండాయి చిన్ని, రామాలయం గుడి కమిటీ సభ్యులు, కత్తెర శ్రీను, కాకులమర్రి అరుణ,దీనబంధం స్వామి అయ్యగారు, జాడి బోజారావు, దాసరి బుజ్జయ్య, చిత్తు బొత్తుల సదానందం , బ్రహ్మం, పెండాల సంతోష్, ఎర్రల ఎల్లయ్య,గుడిమెట్ల కనకతార, వెలకంటి శ్రీను, బాల్య రాజేష్,కుమ్మరి నరేష్, కుమ్మరి రాజు, సంతోష్, నాగరాజు, కొండాయి రాజు, నరసింహులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అడవికి నిప్పు పర్యావరణానికి ముప్పు

- లక్ష్మీదేవిపేట సర్పంచ్ బొమ్మ కంటి వంశావతి రమేష్



**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి ):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అడవిలో అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్‌మాట్లాడుతూ.. అడవికి నిప్పు పెడితే పర్యావరణానికి ముప్పు జరుగుతుందని, అడివి సంరక్షణ సమస్త జీవకోటి పరిరక్షణ అన్న నినాదంతో అవగాహన అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అడవి ప్రాంతాల్లో నేలపై ఆకులు ఎండినా,తుప్పలు వాటి అంతట అవే కుళ్లి నేలపై నేలసారంగా ఏర్పడతాయని వాటిని,కాల్చి బూడిద చేయద్దని తెలిపారు.అటవీ ప్రాంతాల్లో కాల్చిన సిగరెట్, బీడీలు,మంటలు అంటే వస్తువులు పడేయరాదని అన్నారు.తేనె,చీపుర్లు వంటి అటవీ ఉత్పత్తులు సేకరించే సమయంలో తగుజాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ రూప్ కుమార్ తోపాటు వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.